ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.10.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని వెనకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలకు రేపు శంకుస్థాపన చేయనుంది.
2. కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు రాష్ట్రాల వాటా కింద సుమారు లక్షా 78 వేల కోట్ల రూపాయల పన్నుల పంపిణీని ఈరోజు విడుదల చేసింది. కాగా, తెలంగాణకు 3 వేల 745 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి.
3. అటవీశాఖ మంత్రి కొండా సురేఖపై చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు.
4. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టెలి మానస్ యాప్ , వీడియో కాల్ సౌకర్యాన్ని ప్రారంభించింది.

**యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్**

తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలన్న లక్ష్యంతో వివిధ జిల్లాల్లోని 28 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రేపు శంకుస్థాపన చేయనుంది. ఈ మేరకు మొదటి దశలో చేపట్టనున్న పాఠశాలల పనులపై సంబంధిత జిల్లాల కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు టెలీ కాన్ఫరెన్స్

నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలోని షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మధిర నియోజకవర్గంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేస్తారని ప్రధాన కార్యదర్శి తెలిపారు.

PN

**TAX DEVOLUTION:**

కేంద్ర ప్రభుత్వం పలు రాష్ట్రాలకు రాష్ట్రాల వాటా కింద సుమారు లక్షా 78 వేల కోట్ల పన్నుల పంపిణీని ఈరోజు విడుదల చేసింది . కాగా, తెలంగాణకు 3 వేల 745 కోట్ల రూపాయలు విడుదలయ్యాయి. రాబోయే పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని , రాష్ట్రాలు మూలధన వ్యయాన్ని వేగవంతం చేయడానికి , వారి అభివృద్ధి , సంక్షేమ సంబంధిత వ్యయాలకు ఆర్థిక సహాయం చేయడానికి ముందస్తు వాయిదాను విడుదల చేసినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**KTR:**

అటవీశాఖ మంత్రి కొండా సురేఖపై చట్ట ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు నాంపల్లి కోర్టులో పరువునష్టం దావా వేశారు. తన పరువు కు నష్టం కలిగించే లా వ్యాఖ్యలు చేసినందుకు మంత్రి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ తారక రామారావు గతంలో కొండా సురేఖకు లీగల్ నోటీసు కూడా పంపారు. మంత్రి సురేఖ తనపై దురుద్దేశంతో తప్పుడు వ్యాఖ్యలు చే శారని రామారావు తన పిటిషన్‌లో ఆరోపించారు. న్యూస్ ఛానె ళ్లలో ప్రసారమైన వీడియో రికార్డింగ్‌లు , అనేక వార్తాపత్రికలు ప్రచురించిన నివేదికలను ఆయన ఉదహరించారు. ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా ఆమె చేసిన వ్యాఖ్యలను క్రిమినల్ నేరంగా పరిగణించి , సంబంధిత చట్టంలోని సెక్షన్ల కింద ఆమెపై చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు.

DESK

ADD KTR:

నటుడు అక్కినేని నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ స్పందన తెలియచేయాలని నాంపల్లి కోర్టు ఈరోజు కొండా సురేఖ కు నోటీసులు పంపింది. స్థానిక కోర్టు ఈనెల 23వ తేదీని తదుపరి విచారణ తేదీగా నిర్ణయించింది. సమంత-నాగచైతన్య విడాకుల విషయంలో మంత్రి అ నుచితమైన వ్యాఖ్యలపై నాగార్జున 100 కోట్ల రూపాయల పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే.

SHANKAR

TEXTILE:

2030 నాటికి భారతదేశ పు టెక్స్ టైల్ రంగం దాదాపు 350 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది . ఆగస్టు 2024 నాటికి దేశ వాణిజ్య గణాంకాల ప్రకారం, ఈ రంగం రెడీమేడ్ దుస్తులలో సంవత్సరానికి 11 శాతం వృద్ధిని సాధించింది. కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలు, విధాన కార్యక్రమాలను ప్రవేశపెట్టడం ద్వారా నిర్దేషిత ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్ణయించినట్లు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. పిఎం మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్ టైల్ రీజియన్, అపెరల్ (పిఎమ్ మిత్రా) పార్క్ , ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పథకాల ద్వారా వచ్చే మూడు నుంచి ఐదేళ్లలో 90 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది.

NSD

PROGRAMME:

బతుకమ్మ పండుగ ముగింపు రోజైన సద్దుల బతుకమ్మ పండుగను ఈరోజు సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై ఘనంగా నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశా రు. అంతకుముందు సచివాలయం వద్ద అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నుంచి 10 వేల మంది మహిళలు పూల బతుకమ్మలతో శోభాయాత్ర కొనసాగుతోంది. ఈ శోభాయాత్రలో మంత్రి సీతక్క పాల్గొంటున్నా రు. ఈ సందర్భంగా వివిధ కళారూపాయలు,

బాణసంచా, లేజర్ షో లను ప్రదర్శిస్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రివర్గ సహచరులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ బతుకమ్మ పండగను రాష్ట్ర పండుగగా ప్రకటించి ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఈ నేపధ్యంలో బతుకుమ్మ ఆడే ప్రాంతాల్లో వాహనాల రాకపోకలను మళ్లించారు.

**DESK**

**BATHUKAMMA:**

మాజీ ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రావు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సుఖశాంతులతో ఉండాలని తారాక రామారావు, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.

**PN**

**<u>గంజాయి - జోగులాంబ గద్వాల</u>**

జోగులాంబ గద్వాల జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొవాలని, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఈరోజు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందించారు. ప్రజలు బయోందోళనలకు గురవుతున్నారని , ప్రజలకు భరోసా కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవాలని పోరాట సమితి ఎస్పీని కోరింది.

PTC, GADWALA

**TELE MANAS:**

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా టెలి మానస్ యాప్ , వీడియో కాల్ సౌకర్యాన్ని ప్రారంభించింది. ఈ సందర్భంగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ- WHO టెలి మానస్ అసెస్‌మెంట్ రిపోర్ట్, ఉద్యోగుల కోసం సెల్ఫ్-కేర్ మాడ్యూల్ కూడా ప్రారంభించింది. మంత్రిత్వ శాఖ టెలి మానస్ హెల్ప్ లైన్ రెండవ వార్షికోత్సవాన్ని కూడా ఈరోజు జరుపుకుంది. కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి ఆరాధనా పట్నాయక్ మాట్లాడుతూ ... పని ప్రదేశంలో మానసిక ఒత్తిడిని

అధిగమించడానికి పరిష్కారాలు అవసరమని అన్నారు. కార్యాలయంలో మానసిక ఒత్తిడిని నివారించడానికి టెలి మానస్ ప్రధాన పాత్ర పోషిస్తుందని చెప్పారు.

**NSD**

**PONNAM:**

దసరా రోజున ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా ప్రతిజ్ఞ చేయాలని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై ఆందోళన వ్యక్తం చేస్తూ మంత్రి - ఈరోజు వీడియో సందేశం ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజలకు బతుకమ్మ , దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయాలని కోరారు.

**PN**

**<u>డిజిటల్ ఫ్యామిలీ కార్డ్ సర్వే పైలెట్ ప్రాజెక్టు</u>**

పైలెట్ ప్రాజెక్టు ద్వారా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను ప్రామాణికంగా తీసుకొని , అన్ని గ్రామాల్లో కుటుంబ డిజిటల్ కార్డుల సర్వే ను విజయవంతంగా నిర్వహిం చాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**<u>దరఖాస్తులు</u>**

సంగారెడ్డి జిల్లాలోని కస్తూర్బా గురుకుల విద్యాలయాల్లో ఏఎన్ఎం , అకౌంటెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈనెల 10 నుంచి 19 వరకు దరఖాస్తులు స్వీకరించి , 21న మెరిటి జాబితా , 25న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన , 26న ప్రొవిజినల్ మెరిట్ లిస్ట్ , 29 న ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ , కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు.

PTC, SANGAREDDY

**EBSB:**

ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (EBSB) కింద యువ సంగం 5వ దశ నమోదు పోర్టల్‌ను కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఈరోజు ప్రారంభించింది. యువ సంగం అనేది భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు , కేంద్ర పాలిత ప్రాంతాలకు  చెందిన యువత మధ్య సంబంధా  లను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చేపట్టిన  ఒక కార్యక్రమం . 18 నుంచి  30 ఏళ్ల వయస్సులో పు ఉన్న యువత , ప్రధానంగా విద్యార్థులు, NSS/NYKS వాలంటీర్లు, ఈనెల 21వ తేది లోగా చేసుకున్న వరకు రిజిస్ట్రేషన్‌లను ఆమోదిస్తారు. తెలంగాణ రాష్ట్రాన్ని హిమాచల్ ప్రదేశ్‌తో జత చేశారు.

**NSD**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 10th Oct, 2024**

**SDP:HR** **(Released at 16:44)** **PAGE NO: 01**

**<u>TELE MANAS :</u>** The Union Ministry of Health and Family Welfare launched the Tele MANAS App and Video Call Facility on the occasion of World Mental Health Day in New Delhi today. During the event, the World Health Organisation-WHO Tele MANAS assessment report and a self-care module for employees was also launched. The theme of this year is Mental Health at Work highlights the critical connection between mental health and the workplace. The Ministry also celebrated two years of the Tele MANAS Helpline. Additional Secretary in the Ministry of Health and Family Welfare, Aradhana Patnaik said the need for solutions to tackle the mental stress at the workplace. She emphasized that work-life balance can play a major role to avoid mental stress at the workplace because it is not only bad for an individual's career but also affects the personal life. NSD 11

**<u>KTR:</u>** BRS working president KT Rama Rao filed a criminal defamation case against forest Minister Konda Surekha seeking criminal action as per the law in the Nampally Court. He had earlier served a legal notice to Surekha demanding a public apology for her defamatory remarks. In his petition, Taraka Rama Rao alleged that Surekha made false and highly defamatory remarks against him with malafide and oblique motive. He termed her comments as part of a calculated attempt to damage his public image. He cited the video recordings telecast on news channels and reports published by several newspapers. He urged the court to consider her remarks without any evidence, as criminal offenses and initiate action against her under relevant sections of the law. DESK 10

**TATA-CM:** Chief Minister A. Revanth Reddy expressed grief over the death of eminent industrialist and great humanitarian, Ratan Tata. In a statement chief Minister said country has lost a great man," he said, adding that Tata's demise is a huge loss not only for the industrial sector but also for the entire country. Ratan Tata a great person who adhered to values and commitment in the field of business, but also a synonymous with philanthropy. PN 6

**PONNAM:** Telangana Transport Minister Ponnam Prabhakar has appealed to people to take a pledge on Dussehra to follow traffic rules. Voicing concern over the increasing number of road accidents, the minister appealed to people through a video message today. Extending wishes to people on Bathukamma and Dussehra, he urged them to take a pledge to obey traffic rules. PN 5



**TAX DEVOLUTION:** The Central government released tax devolution of over one lakh 78 thousand crore rupees to all State Governments today. According to the Union Finance Ministry, an advance installment was released in view of the upcoming festive season and to enable states to accelerate capital spending and finance their development and welfare related expenditure. Telangana received of tax devolution of 3 thousand 745 crore rupees. NSD 6

**BATHUKAMMA:** Former Chief Minister and BRS president Chandrashekhar Rao extended his heartfelt wishes to people of Telangana, especially women, on the occasion of Saddula Bathukamma festival. He prayed for Mother Nature to bless Telangana with happiness and peace.BRS working president KT Rama Rao and senior MLA T Harish Rao also conveyed their greetings, describing Bathukamma as a festival that celebrates nature and Telangana's rich cultural traditions. PN 6

**ADD KTR:** The Nampally court today sent a notice and sought the response from Forest Minister Konda Surekha in the defamation case filed by actor Akkineni Nagarjuna. The local court set 23rd of this month as the next date of hearing. Nagarjuna filed defamation suit with a 100 crore rupees defamation suit against the Minister for her distasteful comments regarding Samantha-Nagachaitanya divorce. The court after first hearing adjourned the matter to October 14. SHANKAR

**EBSB:** The registration portal for Phase V of Yuva Sangam, under Ek Bharat Shreshtha Bharat (EBSB), was launched today by the Union Ministry of Education. Yuva Sangam is an initiative by the Government of India to strengthen people-to-people connect between youth belonging to different States/UTs of India. Interested youth in age group of 18-30, mainly students, NSS/NYKS volunteers, Registrations will be accepted till 21st October 2024. Telangana has been paired with Himachal Pradesh. NSD 7

**CONFERENCE:** The first phase of the Second Army Commanders' Conference for the year 2024 will be organised in a hybrid mode at Gangtok in Sikkim from today. The two-day conference will serve as a forum for senior commanders to review current operational preparedness, deliberate on critical strategies, and outline future directives. Raksha Mantri Rajnath Singh will address the senior leadership and will be briefed on the emerging security challenges and the response of the Army in the security domain. NSD(ONLY FOR URDU) 7



**PROGRAMME:** Saddula Bathukamma festival the concluding day of Bathukamma festival is being held on Tank Bund this evening in a grand manner. On the occasion several cultural programmes is being organised. Earlier a procession by 10,000 women with decorated floral Bathukamma began from the Martyrs memorial at Secretariate and proceeded to the venue. Artists will display their art forms Fireworks and laser shows. At the function women will showcased their creativity and craftsmanship. Chief Minister Revanth Reddy along with his cabinet collegues and Union Minister Kishan Reddy is attending the programme. The State government has declared as the State festival and made elaborate arrangements for the event. Vehicular traffic was diverted on the routes.DESK 10

**TEXTILE:** India's textile sector is expected to grow to nearly 350 billion dollars by 2030. As per the country's trade data for August 2024, the sector has seen 11 percent year-on-year growth in ready-made garments. The Union Ministry of Textiles, in a statement, said that the Government of India aims to achieve this goal by leveraging a number of schemes and policy initiatives. It said that over 90 thousand crore rupees of investment is expected to flow through the PM Mega Integrated Textile Region and Apparel (PM MITRA) Park and Production Linked Incentive (PLI) schemes in the next three to five years. NSD 8

**GREEN TRIBUNAL:** The National Green Tribunal has sought a reply from the environment ministry and others in a matter regarding the pollution, primarily due to the discharge of pharmaceutical waste, in Sakhi Lake in Patancheruv in Sangareddy district. The green panel was hearing a matter where it had taken suo motu (on its own) cognisance of a newspaper report regarding the lake being contaminated by untreated pharmaceutical waste. In an order passed, a bench of NGT chairperson Justice Prakash Shrivastava said that the report raised a "substantial issue" about compliance with environmental norms. The bench also comprising judicial member Justice Arun Kumar Tyagi and expert member A Senthil Vel impleaded as parties or respondents- the Chennai regional office of the environment ministry, the District magistrate of Hyderabad and member secretaries of Telangana State Pollution Control Board and Central Pollution Control Board. DESK(**ONLY FOR URDU) 13**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 10th Oct, 2024**

**SDP:HR (Released at 17:37) PAGE NO: 04**

**HEADLINES**

1. Central government releases tax devolution of over one lakh 78 thousand crore rupees to all State Governments. Telangana gets 3 thousand 7 45 crore rupees.
2. BRS working president Taraka Rama Rao files a criminal defamation case against forest Minister Konda Surekha seeking criminal action.
3. Centre launches the Tele MANAS App and Video Call Facility on the occasion of World Mental Health Day in New Delhi.
4. India's textile sector is expected to grow to nearly 350 billion dollars by 2030.

**ORDER**

TAX DEVOLUTION – KTR – ADD KTR – TELE MANAS – CONFERENCE – TATA CM -

**BREAK**

PROGRAMME – BATHUKAMMA - TEXTILE – EBSB – GREEN TRIBUNAL –OTHER ITEMS IF ANY…